



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 23 ఏప్రిల్ 2025 - పేజీలు 8


# వైసీపీ యుద్ధం నుంచే పుట్టింది..!

వైసిపికి యుద్ధాలు కొత్త కాదు... యుద్ధం అనే ప్రజా చప్పట్ల మధ్య నుంచి వైసిపి పుట్టింది. పిఎసి సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. యుద్ధానికి.. వైసిపి మధ్య ఉన్న కనెక్షన్ ఆసక్తికరంగా పిఎసి సమావేశంలో జగన్ విశదీకరించడంతో సమావేశంలోని సభ్యులు ఆసక్తికరంగా విన్నారు. వైసీపీకి యుద్ధం కొత్త కాదు... యుద్ధ వాతావరణం లో పుట్టి పెరిగాం... పదేళ్లపాటు యుద్ధం చేసి ఎన్నికల క్షేత్రంలో ప్రజల మనసు గెలుచుకున్నాం.. మళ్లీ గెలుచుకుంటాం.. ఓర్పు. కష్టాలు. మనకి కొత్త కాదు. ప్రజా మద్దతు మనకు ఉంది.. అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయని వైసీపీ నేతలు చెబుతున్నారు... మధ్యలో కూటమి సర్కార్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలపై కూడా జగన్ చలోక్తులు విసిరినట్టు తెలుస్తోంది . 16 నెలల పాటు జైల్లో ఉన్నా.. ఏమైనా అయిందా..! కేసులు పెట్టి వైసిపి నేతలను బెదిరించాలనుకుంటే ఏమి కాదు... ప్రజాక్షేత్రంలో మనం పోరాటం చేద్దాం.. నేను ముందుండి మరో పోరాటం చేద్దాం.. కోటమి సర్కార్.. అందులో ఉన్న పాలకులపై పాలకులపై పది నెలలకే ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతోంది.. మనం ప్రజాక్షేత్రంలో పోరాడటానికి కూటమి ప్రభుత్వం మన చేతికి ఎన్నో అస్త్రాలను అందిస్తోందంటూ అధ్యంతం ఆసక్తికరమైన ప్రసంగం చేసి జగన్ పిఎసి కమిటీ సభ్యుల కు దిశా నిర్దేశాన్ని ఉద్భోదించారు...

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- జగన్ సంచలన వ్యాఖ్యలు
- పిఎసి సమావేశంలో మాట్లాడిన జగన్
- యుద్ధం చేసి రాటు దేలిన పార్టీ
- కూటమి ప్రభుత్వమే అస్త్ర శస్త్రాలను అందిస్తోంది
- ప్రజాక్షేత్రంలో బలం ఉంది. అలుపెరగని పోరాటం చేద్దాం

వైసీపీ కొత్తగా ఏర్పాటు చేసిన పీఏసీ మీటింగులో ఆయన మాట్లాడుతూ యుద్ధానికి వైసీపీకి మధ్య ఉన్న కనెక్షన్ ని ఆసక్తికరంగా చెప్పారు. వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కొత్తగా ఏర్పాటు చేసిన పీఏసీ మీటింగులో ఆయన మాట్లాడుతూ యుద్ధానికి వైసీపీకి మధ్య ఉన్న కనెక్షన్ ని ఆసక్తికరంగా చెప్పారు. యుద్ధం మనకు కొత్త కాదని అంటూ యుద్ధ వాతావరణం నుంచే వైసీపీ పుట్టిందని అన్నారు. అలా యుద్ధ వాతావరణంలోనే పెరిగి పదేళ్ళ పాటు వైసీపీ యుద్ధమే చేసింది అని ఆయన గతాన్ని గుర్తు చేసుకున్నారు.వైసీపీ మిగతా 3వ పేజీలో



# రైతులకు చుక్కలు.. సర్వేయర్లకు కాసులు



గత ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే రైతులకు చుక్కలు చూపిస్తుంటే.. కొంతమంది సర్వేయర్లకు కాసులు కురిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో సర్వే చేస్తున్నామంటూ వసూళ్లకు పాల్పడగా... ప్రస్తుతం ఎల్పీ నంబర్ల సవరణ, విడదీయడానికి అందినకాడికి దండుకుంటున్నారు. గ్రామసభల్లో ఫిర్యాదులు రావడమే దీనికి నిదర్శనం. మీరు భూ సర్వేకోసం దరఖాస్తు చేశారు కదా.. నాలుగు రోజుల్లో చేసేస్తాం.. ఈలోపు కొంత నగదు అవసరముంది. మళ్లీ తిరిగిచ్చేస్తాం. లేదంటే చాలా సమయం పడుతుంది. తర్వాత మీ ఇష్టం... రంగయ్య మీ భూమి సర్వే పూర్తయ్యింది. దస్త్రాలు మండల కార్యాలయానికి వెళ్లాలి. పైఅధికారులు పని పూర్తి చేయాలంటే ఎంతకొంత ఇచ్చుకోవాలి కదండీ... త్వరగా చూడండి. ఇలా తెనాలి డివిజన్ పరిధిలోని కొందరు కొందరు సర్వేయర్లు రైతుల నుంచి అందినకాడికి దోచుకుంటున్నారు. సర్వే అనంతరం వెబ్ ల్యాండ్‌లో మిగతా 3వ పేజీలో

- కాసులిస్తేనే లోపాల సవరణ
- గ్రామ సభల్లో పూర్ సమస్యలపైనే ఫిర్యాదులు
- రెవెన్యూ మంత్రి హెచ్చరించిన పట్టించుకోని అధికారులు
- సొమ్ము నిచ్చిన వారికే భూములు కలుపుతున్నారు
- ఫిర్యాదులు వచ్చిన పట్టించుకునేది ఎవరు?



గత ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే రైతులకు చుక్కలు చూపిస్తుంటే.. కొంతమంది సర్వేయర్లకు కాసులు కురిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో సర్వే చేస్తున్నామంటూ వసూళ్లకు పాల్పడగా... ప్రస్తుతం ఎల్పీ నంబర్ల సవరణ, విడదీయడానికి అందినకాడికి దండుకుంటున్నారు. గ్రామసభల్లో ఫిర్యాదులు రావడమే దీనికి నిదర్శనం. సొమ్మునిచ్చిన వారికి పక్కనున్న భూములు కలుపుతున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. చాలాచోట్ల సర్వేయర్లు, వీఆర్వోలు, ఆర్ ఐ లు. కుమ్మక్కు అవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కాసుల కోసం కక్కుర్తి పడి ఇలాంటి పనులు చేయడం వల్ల ఏ గ్రామంలో, ఏ రైతును కదిలించిన భూ సమస్యలు కుప్పలు తెప్పలుగా వస్తున్నాయి. ఇటీవల రెవెన్యూ సదస్సులో సమస్యల పరిష్కారం కావడం లేదని కొంతమంది ఉన్నతాధికార దృష్టికి తేవడంతో దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ ఉంటే సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదు అధికారులు ఆయన నిలదీశారు. ఫిర్యాదులు తీసుకుంటున్నారే తప్ప వాటిని పరిష్కరించేందుకు అధికారులు ఏమాత్రం సర్వ తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## కబ్జాలపై ఉక్కుపాదం బుల్డోజర్‌తో కొట్టెయ్యండి : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** గత వైపీపీ పాలనలో మాచర్ల పట్టణంలో ఎక్కడ జాగ కనిపిస్తే.., అక్కడ కబ్జారాయుళ్లు రెచ్చిపోయి విచ్చలవిడిగా కబ్జాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే.., వినాయకునిగుట్ట, 27వ వార్డులోని అజాద్ నగర్ కాలనీ, 8,9,10,11 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలను దగ్గరుండి మరి పర్యవేక్షించారు. డ్రైనేజీలను, రోడ్లను పట్టన లేవుట్ కు విరుద్ధంగా యథేచ్ఛగా కబ్జా చేసి.., ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ప్రజల రాకపోకలకు ఆటకం కలిగించే ఏ ఒక్క కట్టడమైనా.. బుల్డోజర్ తో తొలగించాలని మున్సిపల్ కమిషనర్ వేణు బాబు ను ఆయన ఆదేశించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలు చేపడితే.., అవి ఏ దశలో ఉన్నా.. కూల్చివేయాని అధికారులకు సూచించారు. మరోసారి వార్డుల్లో పర్యటించే సమయానికి డ్రైనేజీలో ఉన్న మురుగంతా క్లీన్ చేసి.., పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలపై స్పందించకుంటే ఏ అధికారిని ఉపేక్షించనని మున్సిపల్ కమిషన్ వేణుకు సూచించారు. వినాయకుని గుట్ట, అజాద్ నగర్, కళాకారుల కాలనీ, కోడెల శివప్రసాద్ కాలనీ నందు డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలు సమస్యలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక ప్రజలు నేరుగా వచ్చి ఎమ్మెల్యే జూలకంటికి మొరపెట్టుకున్నారు. దీంతో మున్సిపల్ అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. అక్రమణలతో, వ్యర్థలతో డ్రైనేజీలు నిండిపోతుంటే.., వార్డులు పర్యటించకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ రిపేర్లను గుర్తించి.., యుద్ధప్రాతిపదికన ప్రణాళికలను సిద్ధం చేయాలని కమిషనర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి : డిఎల్‌పిఓ లక్ష్మణరావు




**మాచవరం , మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని నరసరావుపేట డి ఎల్ పి ఓ లక్ష్మణరావు అన్నారు. మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారు అలాగే ప్రతిరోజు చెత్త సేకరణ కార్యక్రమం జరుగుతుందని మీ గృహాల్లో ఉన్న పాత ఎలక్ట్రికల్ వస్తువులు గాని చెత్తను గాని తడి పొడి వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు గ్రామంలో రోడ్లపై ఉన్న దిబ్బలను వెంటనే తొలగించాలని వాటి యజమానులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వెంగళరావు పంచాయతీ కార్యదర్శి రవి గ్రామ పెద్దలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## హత్య కేసులో నిందితుడు అరెస్టు టూటౌన్ సి ఐ. హైమరావు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ఇటీవల బరంపేటలో చోటు చేసుకున్న ఓ హత్య కేసులో నిందితుడైన ఆకుల కిషోర్ ను మంగళవారం అతని ఇంటి వద్దనే అరెస్టు చేసినట్లు రెండవ పట్టణ సీఐ ఎం. హైమారావ్ తెలిపారు.

# భూమి పరిరక్షణ మన అందరి బాధ్యత

**వై డి రామారావు, చైర్మన్, ఏపీ రెడ్ క్రాస్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** పర్యావరణ సమతుల్యత, జీవ వైవిధ్య సంరక్షణ, భూమి పరిరక్షణ కై బాధ్యత తీసుకోవలసిన తరుణం ఆసన్నమైనదని రెడ్ క్రాస్ ఆంధ్రప్రదేశ్ శాఖ చైర్మన్ వైడి రామారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని భారతీయ విద్యాభవనసు నందు నిర్వహించిన ప్రపంచ ధరిత్రి దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మనిషి సౌకర్యవంతమైన జీవనం మరియు తన అవసరాల కోసం ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులను దుర్వినియోగపరుస్తూ భావితరాలకు కాలుష్య భరిత భూమిని అందజేస్తున్నారని రామారావు ఆవేదన చెందారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా భూమి పరిరక్షణకై అందరూ ప్రతిజ్ఞ చేసి పర్యావరణహిత కార్యక్రమాలను చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలు కళాశాలలోని విద్యార్థులను చైతన్య పరిచి ప్లాస్టిక్ నివారణ, మొక్కల పెంపకం వంటి అంశాలతో అవగాహన తరగతులు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి హిమ శైలజ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాలలో మొక్కల పెంపకాన్ని విరివిగా చేపడుతున్నామని, మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ ను బాధ్యతగా స్వీకరించి మొక్కలను చెట్లుగా ఎదిగే వరకు వాటిని సంరక్షించాలని ఆవిడ తెలిపారు. అధిక విద్యుత్ వినియోగం, అనవసర నీటి వాడకం, అధిక సంఖ్యలో వృక్షాలను నరకడం వంటి వాటి వలన భూమి సమతుల్యత దెబ్బతింటున్నదని %ఝుఎష్త్ర% తెలిపారు. అడవులలో వృక్ష సంపద తగ్గడంతో అటవీ జీవాలు మానవ ఆవాసాల వైపు వస్తున్నాయని దీని నివారణకు అడవుల పెంపకం, వృక్ష సంరక్షణ అనివార్యమని ఆమె తెలిపారు.

రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కోశాధికారి రామచంద్ర రాజు మాట్లాడుతూ బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరు భూమి సంరక్షణకై ముందుకు రావాలని, భావితరాలకు కాలుష్య రహిత భూమిని అందజేయడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ గుంటూరు రీజినల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నజీనా బేగం మాట్లాడుతూ పరిశ్రమలు, బహుళ అంతస్తుల నిర్మాణదారులు, కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చి పెక్కు సంఖ్యలో మొక్కలు నాటి, తమ సామాజిక బాధ్యతను గుర్తు ఎరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ గుంటూరు జిల్లా కన్వీనర్ ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రవి వడ్లమాని, భారతీయ విద్యా భవన్ ప్రిన్సిపల్ హేమాంబ, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, రెడ్ క్రాస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులకు సాయం అందించాలని కోరిన సీఎం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై కేంద్ర మంత్రులతో మంగళవారం చర్చించారు. విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు...నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ముందుగా కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ తో భేటీ అయిన చంద్రబాబు జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్ర నిధుల మంజూరుపై చర్చించారు. కేంద్ర పథకమైన జల్ జీవన్ మిషన్ ను రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్న ముఖ్యమంత్రి....ఈ పథకానికి నిధుల విడుదలపై కేంద్ర మంత్రితో చర్చించారు. అదే విధంగా రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపైనా కేంద్ర జలశక్తి మంత్రికి వివరించి...ఈ ప్రాజెక్టుకు సాయం చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే కలిగే ప్రయోజనాలు ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. అదే విధంగా కేంద్ర అటల్ భూజల్ యోజన్ కార్యక్రమంపై భేటీలో చర్చించారు. భూగర్భ జలాల వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన సిఎం...ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. కర్నూలులో హై కోర్టు బెంచ్ అంశంపై ఆయనతో చర్చించారు. బెంచ్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ అమలు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు...అమెరికా సుంకాల కారణంగా రాష్ట్రంలో ఆక్వా రంగంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. భారతదేశ సీ ఫుడ్స్ పై విధించిన 26 శాతం సుంకాలు ఏపీలోని ఆక్వా రంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని సిఎం వివరించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చించి ఆక్వా రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. దీని కోసం తీసుకోవాల్సిన స్వల్ప కాలిక, మధ్యస్థ, దీర్ఘకాలిక చర్యల గురించి పలు ప్రతిపాదనలు సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ భేటీ లలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు పాల్గొన్నారు.

# సోషలిస్టు వ్యవస్థాపకుడు లెనిన్ మహాశయుడు

**155 వ జయంతి సందర్భంగా ఘనమైనటువంటి నివాళి**




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో మొట్టమొదటి సోషలిస్టు వ్యవస్థాపకుడు లెనిన్ మహాశయుడు 155 వ జయంతి సందర్భంగా ఘనమైనటువంటి నివాళి జార్ చక్రవర్తుల రాజ్యాన్ని కుప్పకూలిచి అక్టోబర్ సోషలిస్టు వ్యవస్థని జయప్రదం చేయటంలో కీలక పాత్ర పోషించినటువంటి మహోన్నత వ్యక్తి లెనిన్ మహాశయుడని కారాలు మార్క్స్ సిద్ధాంతానని ఆచరణలో చూపినటువంటి మొట్టమొదటి వ్యక్తి లెనినమహాసేన ఎన్నో దేశాలకి స్వతంత్రం కోసం పోరాటాలు చేస్తున్నటువంటి దేశాలకు అండగా ఉండి తోడుగా ఉన్నటువంటి మహానుభావుడు మహాశయుడని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు ఆయన మాట్లాడుతూ నేటి యువతకి లేని మహాశయుడు ఆదర్శనీడని ఆయన అన్నారు లక్షల పుస్తకాలు చదివి ప్రపంచానికి తన విజ్ఞానాన్ని పంచినటువంటి వ్యక్తి లెనిన్ అన్నారు సామ్రాజ్య వాదులను వెన్నులో వణుకు పుట్టించినటువంటి గొప్ప నాయకుడు లెనిన్ అన్నారు అనేక దేశాలకి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించి భారతదేశానికి కూడా తన వంతు సహకారం అందించి రష్యా ఫెడరేషన్తో భారతకు మంచి భవిష్యత్తు ఉండేలా ప్రణాళికలను ఏర్పాటు చేసినటువంటి లెనిన్ మహాసేడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య కోటేశ్వరరావు వెంకట్రావు సాయి పవను శ్రీను వెంకటేశ్వర్లు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత చేరువ కావాలి

## నరసరావుపేటలో పోలీస్‌స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన పల్నాడు జిల్లా ఎస్పి కె.శ్రీనివాసరావు






**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** నరసరావు పేట పట్టణ పోలీసు స్టేషన్‌లను జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బంది పనితీరును, మొత్తం రికార్డులను ఎఫ్ఐర్ ఇండెక్స్, కేసు డైరీలను, రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సంధర్భంగా యస్.పి నరసరావు పేట1వ పట్టణ మరియు 2వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ లకు మరియు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.రిసెప్షన్ నందు హాజరుగా ఉన్న మహిళా కానిస్టేబుల్ తో ఎస్.పి ఫిర్యాదుదారులు వచ్చినప్పుడు రిసెప్షన్ కానిస్టేబుల్ వారితో మెలగవలసిన విధానము మరియు ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేసినప్పుడు వారికి అందజేయవలసిన రసీదు గురించి సూచనలు చేసినారు. విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి క్షుణ్ణంగా పరిశీలించారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, తగిన సూచనలు సలహాలను చేశారు. విచారణ దశలో ఉన్న పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ కు గల కారణాలు తెలుసుకుని, వాటి విచారణ వేగవంతం చేయడానికి పలు సూచనలు చేసారు.రౌడీషీటర్ లపై నిరంతర ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ కేసుల సిడి ఫైల్స్ ను, ఇతర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. పెండింగ్ లో ఉన్న కేసులను ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన పూర్తిచేయాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. రెండు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో విజబుల్ పోలీసింగ్ నిర్వహించి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, సమస్యలు ఉండే ప్రదేశాలను గుర్తించి బీట్లను పెంచి గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. అక్రమ మద్యం, అక్రమ ఇసుక, గంజాయి మొదలైన నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, నిల్వలపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామ/వార్డు సచివాలయాల పోలీసుల సహకారంతో మహిళలపై జరుగుతున్న నేరాల అరికట్టడంపై దృష్టి పెట్టి, వాటిని అరికట్టాలని తెలిపారు. అంతేకాకుండా సైబర్ నేరాలు, ముఖ్యంగా లోన్ యాప్ ల మోసాలు, ఫోక్సో నేరాలపై విస్తృతంగా అవగాహన కలిగించాలని ప్రత్యేకంగా ఆదేశించినారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యొక్క యోగక్షేమాల విషయంలో ఎటువంటి సమస్య ఉన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందే వ్యవస్థకు వెన్నెముక అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట డిఎస్పి కె. నాగేశ్వరరావు, నరసరావుపేట 1వ పట్టణ సి.ఐ ఎంవీ. చరణ్, నరసరావుపేట రెండో పట్టణ సీఐ ఎం.హైమా రావు ,నరసరావు పేట 1వ పట్టణ ఎస్సై వంశీ కృష్ణ, నరసరావుపేట 2వ పట్టణ ఎస్సైలు ల్.ప్రియాంక, అశోక్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ల పరిశీలించిన డీఎస్‌పీఓ లక్ష్మణరావు







**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మోర్జంపాడు మాచవరం పిన్నెల్లి గ్రామాల్లోని ఎస్ డబ్ల్యూ పిసి చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలను నరసరావుపేట డిఎల్పిఓ లక్ష్మణరావు పరిశీలించారు ఈ సందర్భంగా డిఎల్పిఓ లక్ష్మణరావు మాట్లాడుతూ చెత్త సేకరించే సమయంలో తడి పొడి చెత్తల సేకరించాలని ఆయా సంపద కేంద్రాలకు వాటిని తీసుకువచ్చి వేరువేరుగా నిలువలు చేయాలన్నారు అలాగే పారిశుధ్య కార్మికులకు చెత్త సేకరణ పై సూచనలు సలహాలు అందజేశారు. మండలంలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి పాత ఎలక్ట్రికల్ వస్తువులను శాస్త్రీయ పద్ధతిలో డిస్పోస్ చేసే విధంగా తమ సిబ్బంది ఉన్నారన్నారు అలాగే రోడ్లపై చెత్తాచెదారాలను ఎక్కువగా నిలువలు ఉంచరాదని వెంటనే చెత్త సేకరణ కేంద్రాలకు తరలించాలన్నారు .ఈ గ్రామాల్లోని పలు రోడ్లను కూడా ఆయన పరిశీలించాడు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు చెత్త సేకరణ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంగళరావు పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరరావు రవి మహమ్మద్ ఖాన్ బిల్ కలెక్టర్లు మరియు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాలేటి కృష్ణవేణికి మే 5 వరకు రిమాండ్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట కోర్టుకు వైసీపీ మహిళ నేత పాలేటి కృష్ణవేణిను హాజరు పరిచారు. పాలేటి కృష్ణవేణికి మే 5 వరకు నరసరావుపేట కోర్టు రిమాండ్ విధించింది. గుంటూరు జిల్లా జైల్లో ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా కృష్ణవేణి ఉన్నారు. పిటి వారెంట్ పై నరసరావుపేట కోర్టులో కృష్ణవేణిని హాజరు పరిచిన పోలీసులు. ఈనెల 11న వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా పట్టణంలో నిరసన ప్రదర్శన. ఈ ప్రదర్శనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ప్రధానమంత్రి మోడీ ల చిత్రపటాలపై చెప్పులతో కొట్టినట్లు ట్విట్టర్లో అసత్య ప్రచారం చేసిన కృష్ణవేణి నరసరావుపేట వన్ టౌన్ పిఎస్ లో పాలేటి కృష్ణవేణిపై రేషన్ డీలర్ విష్ణు నారాయణ ఫిర్యాదు చేశారు. నారాయణ ఫిర్యాదుతో కృష్ణవేణిపై కేసు నమోదు చేసిన పోలీసులు నరసరావుపేట వన్ టౌన్ పిఎస్ లో 196(1), 352, 353(2), 336(3), 336(4), 340(2), బిఎన్ఎస్ 69 ఐటి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు.

## 2.50 లక్షల టన్నుల ఇసుక నిల్వ చేయండి

### పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



**నరసరావు పేట, మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో ఇసుక తవ్వకాలు నిలిచిపోనున్న కారణంగా జూన్ 01 నాటికి జిల్లాలో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను స్టాక్ పాయింట్లలో నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. ఇసుక నిల్వ చేసేందుకు స్టాక్ పాయింట్లను గుర్తించాలన్నారు. అన్ని స్టాక్ పాయింట్లలో ఇసుక నిర్వహణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఇసుక రీచుల్లో ఇసుక తవ్వకాల కోసం ఏజెన్సీల నియామకం ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ముందుగా దిడుగు -1 రీచులో ప్రయోగాత్మకంగా నామినేషన్ విధానంలో ఏజెన్సీని నియమించాలన్నారు. నామినేషన్ విధానం ఫలితాన్ని బట్టి మిగిలిన రీచుల్లో ఏజెన్సీల నియామకంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జిల్లాలోని 5 ఇసుక రీచులలో అక్టోబరు వరకూ తవ్వకాలు చేపట్టేందుకు పర్యావరణ శాఖ నుంచి అనుమతి లభించిందన్నారు. దీంతో 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకానికి అందుబాటులోకి వస్తుందన్నారు. అంబడి పూడి – 1,2,3 రీచులు, కోనూరు -1 రీచుల్లో అక్టోబరు 22 వరకూ ఉందని చెప్పారు.

## వైసీపీ యుద్ధం నుంచే పుట్టింది..!

(మొదటి పేజీ తరువాయి)

ఎపుడూ పోరాటాలకు వెరవదు అని ఆయన చెప్పారు. తనను పదహారు నెలల పాటు జైలులో ఉంచారు, ఏమైంది అని ఆయన ప్రశ్నించారు. కేసులు పెట్టి వైసీపీ వారిని బెదిరించాలని అనుకుంటే కుదిరేది కాదని ఆయన అన్నారు. కేసులతో జైలు పాలు చేయవచ్చు కానీ కూటమి ప్రభుత్వం మీద పెరిగిన ప్రజా వ్యతిరేకతను ఎవరూ తగ్గించలేరని ఆయన అన్నారు. ప్రజల సమస్యల గురించి పోరాటాలు చేస్తే కచ్చితంగా వారి అండ వైసీపీకి దక్కుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నో ఆయుధాలు ఇస్తోందని జగన్ అండం విశేషం. వాటిని పట్టుకుని ప్రజలలోకి వెళ్ళాలని ఆయన కోరారు. ఎవరో ఆదేశాలు ఇచ్చేంతవరకూ ఊరుకోకుండా పీఏసీ సభ్యులే ఇక మీదట పార్టీలో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రతీ అంశం మీద పీఏసీ మీటింగులు పెట్టాలని అదే విధంగా ఆ మీటింగుల ద్వారా సరైన నిర్ణయాలను తీసుకుని వాటిని పార్టీకి అందించాలని ఆయన కోరారు. పార్టీకే దిశా నిర్దేశం చేసేలా పీఏసీ పనితీరు ఉండాలని జగన్ కోరుకున్నారు. చమక్' గ్రాస్ రూట్ లెవెల్‌లో పార్టీ యాక్టివిటీని పెంచాలని జగన్ సూచించారు. కార్యకర్తనే వైసీపీ ముందుకు పెట్టి పోరాటం చేస్తుంది అని అన్నారు. టీడీపీకి అనేక అనుకూల పత్రికలు చానళ్ళు ఉన్నాయని వైసీపీకి కార్యకర్తలే ఆ లోటు తీర్చాలని జగన్ కోరారు. చేతిలో ఉన్న ఫోన్ తో జనాలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను అక్రమాలను విప్పి చెప్పాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా పీఏసీ మీద జగన్ గురుతర బాధ్యతలు పెట్టారు, తరచూ సమావేశం కావాలని కోరారు. ఆదేశాలు వచ్చేంతవరకూ వేచి ఉండరాదని తామే నిర్ణయాలు తీసుకుని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మరి జగన్ ఈ విధంగా పీఏసీకి ఫుల్ పవర్స్ ఇచ్చినట్లేనా అన్న చర్చ సాగుతోంది. మరో వైపు పీఏసీ నిర్ణయాలను పార్టీ ఆమోదిస్తుందని అత్యున్నత వేదిక అదే అని జగన్ చెప్పడం ద్వారా సీనియర్ల పాత్రను పార్టీలో పెంచబోతున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. మొత్తానికి జగన్ భారం అంతా పీఏసీ మీదనే వేశారని అంటున్నారు. చూడాలి మరి పీఏసీ ఏ తీరున ముందు ముందు తన నిర్ణయాలతో వైసీపీని నడిపిస్తుందో. వేచి చూద్దాం.

## రైతులకు చుక్కలు.. సర్వేయర్లకు కాసులు


(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడిన భూమి తాలూకు హెచ్చుతగ్గులు, ఎల్‌పీ నంబర్లు సరిచేయడానికి, విడదీయడానికి కొందరు సర్వేయర్లు నగదును డిమాండ్ చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇటీవల జరిగిన రీసర్వే గ్రామసభల్లో గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రాంతాన్ని బట్టి గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వేలో భూమి సరిహద్దులు, విస్తీర్ణం, మ్యుటేషన్, డివిజన్, పేర్లు, సర్వే నంబర్లు, రైతుల పేర్లు, కొలతల్లో వ్యత్యాసం, కంప్యూటర్లో నమోదు చేయకపోవడం, పట్టా సబ్ డివిజన్ చేయక భూమి మొత్తం ఆ సర్వే నెంబరులో ఉన్నదాన్ని ఒకే రైతు పేరున చూపడం వంటి అనేక సమస్యలు తలెత్తాయి. వాటిని సరిదిద్దేందుకు ప్రాంతాన్ని బట్టి రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు డిమాండ్ చేస్తున్నారు. రైతులకు సమస్యలు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించి, అర్జీలు స్వీకరిస్తుంది. ఆ సభల్లో సర్వేయర్లపై ఫిర్యాదులు రావడం అధికారులను విస్మయానికి గురిచేస్తోంది.

**సొమ్ములిచ్చిన వారికి కలిపేశారు**

పొలాలకు సమీపంలోని కాలువ గట్లు, పుంత రోడ్లను, చిన్న, సన్నకారు రైతుల పొలాల్లోని కొంతభాగాన్ని సైతం బడా రైతుల భూమిలో కలిపి చూపించారనే ఆరోపణలున్నాయి. ఒక గ్రామంలో సెంటు భూమికి మంచి డిమాండ్ ఉంది. సర్వే సమయంలో డబ్బులిచ్చిన వారికి కొంత భూమిని కలిపారని, వాటిపై రైతులు గ్రామసభలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గుంటూరు డివిజన్‌లో ఓ గ్రామంలో రైతుకు సంబంధించిన భూమి కుటుంబ కలహాల నేపథ్యంలో వివాదంలో ఉంది. సర్వేయరుకు చేతులు తడపడంతో ఒకరి అనుభవంలో ఉన్నట్లు అనుకూలంగా నివేదిక ఇచ్చారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు ఎంతోమంది రైతులు కొంతమంది సర్వేయర్ల తీరుతో ఇబ్బందులు పడుతున్నారు. మండల రెవెన్యూ కార్యాలయాలు, సచివాలయాల్లో విధులు నిర్వహించే కొంతమంది కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం ఉండదని, సొమ్ములిస్తేనే పనులు జరుగుతాయని, లేదంటే లేదని కరాఖండీగా చెప్పడం గమనార్హం. జాయింట్ ఎల్‌పీ ఉన్న వారందరికీ ఎటువంటి చలానా రుసుము చెల్లించనవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించిన అవి మాటలకే పరిమితమయ్యాయి.

## నీతులు చెప్పే కోతుల బొమ్మలకు 20 ఏళ్లు..



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని తాలుకా న్యాయస్థానం ప్రాంగణంలో చెడు వినకు, చెడు అనకు, చెడు కనకు అనే నీతిని చూపించే మూడు కోతుల బొమ్మలు ఏర్పాటు చేసి 20 వసంతాలు అయింది. ఈ సందర్భంగా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మూడు కోతుల బొమ్మలకు మూడు దండలు వేసి ఆనాటి విషయాలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మాజీ ఇంటెలిజెన్స్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ సమంజసం

## - మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్



**గుంటూరు మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టు సమంజసమని రాష్ట్ర చరిత్రలోనే కూటమి ప్రభుత్వం తీసుకున్న సాహోసోపేత నిర్ణయంమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అభివర్ణించారు. మాజీ ఇంటెలిజెన్స్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలోమంగళవారం ఉదయం మాణిక్య వరప్రసాద్ తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాదుతూ పి ఎస్ ఆర్ ఆంజనేయులు తన విధి నిర్వహణల అధికార పరిధికి మించి చెలరేగి పోయాడన్నారు. తాడేపల్లి యజమానుల ఇష్టా ఇష్టాలను గమనించి అందుకు అనుగుణంగా చట్టాన్ని కాపాడాల్సిన అధికారి చట్ట వ్యతిరేక పద్ధతుల్లో ఆంధ్ర శశికళ ఇష్టం లేని వారందరిపై ఫోన్ ట్యాపింగ్ చేశాడని విమర్శించారు. జగన్ తాను చెప్పినట్లు నదుచుకునే విధంగా ఆంధ్ర శశికళ నిర్వహించిన నాటకంలో వైయస్సార్ ఆంజనేయులు ప్రధాన పాత్ర వహించాడని దుయ్య బట్టారు. హిందీ సినీ నటి కాదంబరి జేత్వానిని ఆంధ్ర పోలీసులకు ఎటువంటి సంబంధం లేకపోయినా ఎవరినో మెప్పించడానికి ఆంధ్రకు తీసుకువచ్చి నిర్బంధించి అక్రమ కేసులు పెట్టి ఆమె తల్లిదండ్రులు సోదరుడిపై కేసులు బనాయించాడని విమర్శించారు. ప్రత్యేకించి మహిళల కేసుల్లోనే పిఎస్ఆర్ ఆంజనేయులు ఎందుకు శ్రద్ధ చూపారో కూటమి ప్రభుత్వం ఆ దిశగా విచారణ చేయాలని సూచిం చారు. ఆంధ్ర శశికళచేసిన అన్ని దుర్మార్గాలు, నేరాలు, కుట్రల్లో ప్రధాన పాత్ర పిఎస్ఆర్ ఆంజనేయులు వహించాడని తెలిపారు. అతను చేసిన అన్ని దుర్మార్గాలపై ప్రత్యేక విచారణ జరిపించి ప్రజల ముందుంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మెరిగల మణికు మార్, ఎంజెఎస్ఎస్ నాయకులు అత్తోట జోసఫ్ కుమార్, బీసీ నాయకుడు చాపర్తి గోపి పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన రాంబాబు



**పెదకాకాని, మేజర్ న్యూస్:-**
గుడివాడకు చెందిన అల్లూరి అరుణ మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ క్రమంలో ఆపరేషన్ చేయాలని అందుకు బ్లడ్ కావాలని సంబంధిత డాక్టర్లు తెలియజేశారు. విషయం తెలుసుకున్న మండల పరిధిలోని నంబూరు గ్రామానికి చెందిన నంబూరు రాంబాబు వెంటనే ఎన్ఆర్ఐ హాస్పిటల్‌కి వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ప్రమాదం ఏమీ ఉండదని, ఇప్పటికీ నేను 12వ, సారి రక్తదానం చేశానని, చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎవరికైనా బ్లడ్ కావాల్సి వస్తే 9030999367 నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు.

# చిరు ఉద్యోగుల జీతాలు సకాలంలో చెల్లించాలి : సిపిఎం



**గుంటూరు మేజర్ న్యూస్ :**
చిరు ఉద్యోగులకు సంబంధించిన జీతాలు ప్రతినెల మొదటి వారంలో చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెల మూడు వారాలు దాటినా మార్చి నెల జీతాలు ఆశా వర్కర్లు, వీఆర్ఏలకు నేటి వరకు చెల్లించలేదు. ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ (ఏపీ సీఎన్ఎఫ్)పథకంలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులకు 12 నెలలు జీతాలు బకాయి ఉంది. సి ఆర్ డి ఏ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలని ఇటీవల పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లు తమ జీతాల చెల్లింపు కోసం నిరంతరం సమ్మెలు చేయాల్సిన పరిస్థితికి నెట్టబడుతున్నారు.అసలే అంతంత మాత్రం జీతాలతో నెట్టుకొస్తున్న చిరు ఉద్యోగుల జీతాల చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు అశ్రద్ధ వహించటం సరైనది కాదని ఉద్యోగులందరికీ ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు.

# చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు



పెదకాకాని,మేజర్ న్యూస్ :- మంగళగిరి గుడ్ షెఫర్డ్ సేవా సంస్థ సిపి ప్రాజెక్టు ఇంచార్జ్ సిస్టర్ లత ఆధ్వర్యంలో మంగళవారం పెదకాకాని 4వ, సచివాలయంలో బాలల పార్లమెంట్ యొక్క నిర్మాణం, విధి విధానాలపై చైల్డ్ ప్రొడక్షన్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇత్రాయేలు విచ్చేసి ఈ సంస్థ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గురించి వివరించారు. పార్లమెంటు నిర్మాణం, ఏ విధంగా జరుగుతుంది అనే విషయంపై క్లుప్తంగా వివరించారు. పార్లమెంట్ ఏర్పాటు చేయడం వల్ల బాలలకు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు వస్తాయని తెలిపారు. ఎ. పోతురాజు, యం. సుభాని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ డి శ్రీనివాసరావు, చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ కె. అనూష, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, ఎన్. నాగమణి, బి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 26.27.28 తేదీల్లో కడపలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక,రాజకీయ శిక్షణ తరగతులు

## - పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

## - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ




**గుంటూరు మేజర్ న్యూస్:**
ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల ఏప్రిల్ 26,27,28 తేదీలలో కడప నగరంలో జరుగనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా ,వైజ్ఞానిక ,రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఈరోజు స్థానిక కొత్తపేట మల్లయ్య లింగం భవన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బందెల నాసర్ జీ హాజరయ్యారు..ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన ఈ రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులను సైద్ధాంతికంగా తయారు చేసేందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతా యన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. విద్యను పూర్తిగా కాషాయకరణ చేసే పద్ధతుల్లో బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల చరిత్రను తీసివేసి,,బ్రిటిష్ వారికి తత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడానికి ఏఐఎస్ఎఫ్ ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేస్తుందన్నారు మేము అధికారంలోకి వస్తే విద్యార్థులు కవి చేస్తా మీవి చేస్తామని కళ్ళు బుల్లి మాటలు చెప్పి గద్దెనెక్కి 9 10 నెలలు గడుస్తున్నా గాని విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి బిడ్డకు 15వేల రూపాయలు ఇస్తామని తెలిపిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విద్యా సంవత్సరం అమలు చేయలేము రేపు విద్యా సంవత్సరం నుంచి ఇస్తామన్నారు మరి ఈ విద్యా సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎవరిని అడగాలని ప్రశ్నించారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మీ విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులు, కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు 10 లక్షలకు పైగా వారి సర్టిఫికెట్లు రాక ఉద్యోగాలకు వెళ్లలేక ఉన్నారని, రాష్ట్రవ్యాప్తంగా 3580 కోట్లు పెండింగ్లో ఉంటే సంక్రాంతి కానుకగా 788 కోట్లు మాత్రమే ప్రకటిస్తే మిగతా డబ్బులు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. 3580 కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా కార్యదర్శి యశ్వంత్ మాట్లాడుతూ పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలల గడుస్తున్నప్పటికీ ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీ జీవో నెంబర్ 77 దాని మాట అసలు ఎక్కడ కూడా ప్రస్తావన రాష్ట్ర ప్రభుత్వం చేయలేదన్నారు తక్షణమే పీజీ విద్యార్థులకు శాపంగా మన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఈ విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులలో సుదీర్ఘంగా మూడు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామనీ తెలియజేశారు ఈ శిక్షణ తరగతులకు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రణీత్ , వెంకట్, అజయ్ , అమీర్, సాయి గణేష్, చందు , కిషోర్ , ఏలియా, అశోక్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :**

పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో జరిగినటువంటి సాంఘిక బహిష్కరణను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక సేవా ట్రస్టు తీవ్రంగా ఖండించింది. ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు అక్కిదాస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి మనకి సుమారుగా 80 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఈ విధంగా దళితులను సాంఘిక బహిష్కరణ చేయటం చాలా దుర్మార్గపు చర్య అన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా బాధితహించాలని, పిఠాపురం స్థానిక ఎమ్మెల్యే మరియు డిప్యూటీ సీఎం అయినటువంటి పవన్ కళ్యాణ్ కూడా బాధ్యత ఉందని ఆరోపించారు. ఆయన వెంటనే స్పందించి విద్యుత్ ఘాతంతో చనిపోయిన బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో శాంతి చర్చల ద్వారా ప్రశాంత వాతావరణ నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ దుబాయ్ బాబు, కనపర్తి సతీష్ కుమార్, తుమ్మల తులసి, ఏతాటి అనిల్, ఉన్నవ్ రాజేష్, నల్లగండ్ల రవిచంద్ర, పెరికల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా శాంతి కళ్యాణం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల గ్రామంలోని రైలుపేట మార్కెట్ సమీపంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రవణ నక్షత్రం సందర్భంగా మంగళవారం స్వామివారికి ఘనంగా శాంతి కళ్యాణం నిర్వహించారు. ఉదయం విశ్వక్షణ పూజ, పుణ్యహావాచనం నిర్వహించారు .తదనంతరం అర్చకులు దత్త సాయి, రామ చంద్ర. లు స్వామివారికి వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు, తదనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. కొంగర సుధీర్ బాబు, కోనేరు మల్లికార్జునరావు, వంకధార పని, చుండూరు ఉమామహేశ్వరరావు, కంభంపాటి. క్రాంతికుమార్ తదితరులు పాల్గొని ప్రత్యేక ఏర్పాట్లను చేయగా భక్తులు మహిళలు గ్రామస్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని . తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఉపాధి హామీ కూలీలకు బకాయిలు చెల్లించాలి



**తెనాలి, మేజర్ న్యూస్**

గుడివాడ గ్రామంలో ఏప్రిల్ నెలలో చేసిన ఉపాధి హామీ పనులకు వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు .మంగళవారం తెనాలి రూరల్ మండలం గుడివాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి ఉపాధి హామీ పని ప్రదేశాన్ని పరిశీలించి ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు అనేక సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకువచ్చారు. వారు మాట్లాడుతూ ఫిబ్రవరి ,మార్చి నెలలో చేసిన పనులకు ఇంతవరకు వేతనాలు ఇవ్వలేదని మేము ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కనీస వేతనం 307 రూపాయలు పడటం లేదని కేవలం 250 రూపాయలు మాత్రమే బిల్లు వస్తుందని తెలిపారు .అలాగే గతంలో మంచినీళ్లకు డబ్బులు చెల్లించే వారని పలుగు పారకు సానపడటానికి డబ్బులు చెల్లించే వారిని అవి ఇవ్వటం లేదని తెలిపారు. అలాగే ఐదు కిలోమీటర్లు దూరం వెళ్తే ఆటోలకు చార్జీలు కూడా ఇవ్వటం లేదని వాపోయారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని సమ్మర్ అలవెన్స్ కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా ఈమని అప్పారావు మలకా శివ సాంబిరెడ్డి గారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించిందని, అలాగే ఉపాధి హామీ ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తుందని తెలిపారు .ఉపాధి పని యడల కూలీలకు విరక్తి కలిగే విధంగా రెండు పూటల మచ్చరు వేయటం, అలాగే మౌలిక వసతులు కల్పించకపోవడం ,వేతనాలు టైం కి ఇవ్వకపోవటం చేస్తున్నారని విమర్శించారు. ఫిబ్రవరి నెలలో చేసిన పనికి ఇంతవరకు బిల్లు రాకపోతే కూలీలు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. ఉపాధి హామీని కాపాడుకునే దానికోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాగే ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని చెబుతూ ఉపాధి హామీ నిధులను భూస్వాములు కట్టబెట్టే దాని కోసం కుట్రలు చేస్తున్నారని తెలిపారు. అలాగే పనికి వచ్చే సందర్భంలో ఎండల తీవ్రత వల్ల వడదెబ్బ తగిలి మరణిస్తే అటువంటి వారికి నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పనిచేసే సందర్భంలో గాయాలైన వారికి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు .ఉపాధి హామీకి బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న దృశ్యం

### ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి : నర్రా రంగస్వామి




**రెంటచింతల మేజర్ న్యూస్ :**

మే 15 నుంచి నాలుగు రోజుల పాటు తిరుపతిలో జరగనున్న ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నియోజకవర్గ కార్యదర్శి నర్రా రంగ స్వామి కోరారు. రెంటచింతలలోని సిపిఐ కార్యాలయం నందు మంగళవారం మహాసభల గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్రా రంగస్వామి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో జరుగుతున్న నియంతృత్వ కార్పొరేట్ విధానాలతో యువతకు తీరని నష్టం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నో పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు, చట్ట సవరణలకు పాల్పడి, స్వలాభం కోసం కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు సిద్ధమయ్యాయన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ లలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఎన్నికల సంస్కరణలను తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి, ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు చేపట్టిన మహాసభల విజయవంతానికి యువత, అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, ప్రజలు భారీగా తరలిరావాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కేతావత్ రంగ నాయ కులు, తాలూరి అనిల్, పి.ప్రదీప్, సామెల్ జాన్, మామిడి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## 5 శాతం రాయితీతో పన్ను చెల్లింపుకు 8 రోజులే గడువు



**గుంటూరు మేజర్ న్యూస్ :**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025–26) సంబందించిన ఆస్తి పన్నును ముందస్తుగా ఏప్రిల్ నెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ లభిస్తుందని, ఇప్పటి వరకు 32,041 మంది ఈ రాయితీని వినియోగించుకొని రూ.24.50 కోట్లు చెల్లించారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, ఈ నెల 30లోపు ఆస్తి పన్నుని ఏక మొత్తంగా చెల్లిస్తే పన్ను రాయితీ లభిస్తుందని తెలిపారు. అలాగే ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్నుబకాయిలను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని కూడా ఈ నెలాఖరులోపు చెల్లించి పొందవచ్చని తెలిపారు. నగరంలోని ఆస్తి, ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు. ఆస్తి పన్నుదారులకు సౌలభ్యంగా జిఎంసి ప్రధాన కార్యాలయంలో 8, సర్కిల్ కార్యాలయంలోని 6 ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లు ప్రతి రోజు ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల వరకు పని చేసెలా ఏర్పాటు చేశామని తెలిపారు.

## ఈనెల 26న రేవులకు వేలంపాట సీఈఓ జ్యోతిబసు వెల్లడి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని నాలుగు రేవులకు ఈనెల 26వ తేదీన పాటలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు మంగళవారం తెలిపారు. సీల్డ్ టెండర్లు ద్వారా ఈ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొన్నిటికి సీల్డ్ టెండర్ల ద్వారా పాటలు జరగగా ,మిగిలిన నాలుగు రేవులకు సంబంధించి ఈ షీల్డ్ టెండర్లు ఈనెల 26న జరుగుతాయని ఆయన వివరించారు. అచ్చంపేట మండలంలోని చింతపల్లి, మాదిపాడు, మాచవరం మండలంలోని గోవిందాపురం. కొల్లిపర మండలంలోని వల్లభాపురం రేవులకు బహిరంగ వేలం జరుగుతుందని వెల్లడించారు. ఉదయం 10:30 గంటలకు వేలం ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు.

# ఏ ఎన్ యు ఇంజనీరింగ్ వారి ఆధ్వర్యంలో జాతీయ వర్క్ షాప్



**ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్ :-**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం వారి ఆధ్వర్యంలో యుజిసి స్పాన్సర్ రెండు రోజుల జాతీయ వర్క్ షాప్ అన్ మ్యానెడ్ ఏరియల్ వెహికల్స్, అడ్వాన్సెస్ అప్లికేషన్స్ రెండు రోజుల వర్క్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమం డైక్ మెన్ ఆడిటోరియంలో మంగళవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సర్ ప్రొ. గంగాధర్ ప్రారంభించి మాట్లాడుతూ ఎన్.విడిఐ టెక్నాలజీని వాడి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీస్ డ్రోన్ లో ఉపయోగిస్తున్నారని, వాటి అన్నిటి మీద అవగాహన పెంచుకొని డ్రోన్ టెక్నాలజీలో అన్ని విభాగాల విద్యార్థినీ విద్యార్థులు ప్రతిభ సాధించాలని తెలిపారు . కీనోట్ స్పీకర్ గా విచ్చేసిన గడిమి శెట్టి సురేష్ ,జనరల్ మేనేజర్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రాన్ని డ్రోన్ హబ్ గా మార్చాలని ఓర్వకల్లు, కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు. విజయవాడ వరదల సమయంలో డ్రోన్ సేవలను వివిధ రూపాల్లో వినియోగించుకొని త్వరితగతిన సేవలందించడం జరిగిందని అన్నారు. విశిష్ఠ అతిథులుగా విజయ్ వీరమల్లు సిటిఓఆర్ అండ్ డి మ్యానుఫ్యాక్చరింగ్ పవ మాన్ ఏవియేషన్, హైదరాబాద్. మాట్లాడుతూ వర్టికల్ టేక్ ఆఫ్ అండ్ ల్యాండింగ్(విటిఓఎల్), ఫిక్స్డ్ వింగ్స్ మీద అవగాహన కలిగించారు. హృషికేశ్ వాడ్కర్ ,ఎకౌంటబుల్ మేనేజర్, ఆర్ పిటిఓ పవామాన్ ఏవియేషన్ హైదరాబాద్ మాట్లాడుతూ డ్రోన్ యొక్క ట్రైనింగ్ డెమో ఇవ్వడం జరిగింది. వంశీధర్ మజ్జి, సీఈఓ ఏరో మైండ్స్ డ్రోన్ సర్వీసెస్, విజయవాడ మాట్లాడుతూ డ్రోన్ యొక్క ఫ్యూచర్ ట్రెండ్స్ గురించి తెలిపారు. సాయి కృష్ణ అనురూప్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి సీఈఓ ట్రీ డి హబ్స్ మాట్లాడుతూ నేను యూనివర్సిటీలో ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని ఈ స్థితికి ఎదిగానని మీరు కూడా ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. తొలుత అతిథులను డాక్టర్ విజయ్ ప్రకాష్ సభా పరిచయం చేశారు అనంతరం ప్రారంభోత్సవ దీపం వెలిగించడం జరిగింది అనంతరం యూనివర్సిటీ గేయం ఆలపించి కార్యక్రమం నడిపించడం జరిగింది. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి, అనుమతులు సహకారాలు అందించిన యూనివర్సిటీ అధికారులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు రెండు రోజుల వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ ఎండి తౌ షిఫ్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ట్రెజరర్ డాక్టర్ సిహెచ్. తిరుమలరావు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ ఇలాంటి అవకాశాల్ని విద్యార్థులు అధ్యాపకులు, పరిశోధకులు వినియోగించుకోవాలని కార్యక్రమం దిగ్విజయం కావాలని కోరారు. కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య రత్న శిలామణి,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి. సిద్దయ్య, అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం. గోపికృష్ణ, డాక్టర్ డి. చంద్రమౌళి,మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ బోయపాటి పూర్ణ చంద్రశేఖర్, అధ్యాపకులు డాక్టర్ టి.సుశీల, కొండ శ్రీదేవి, పి. నరేంద్రమోహన్,అతిథి అధ్యాపకులు డాక్టర్ బి. విజయ్ కుమార్, ప్రణతి రెడ్డి, సాంకేతిక సిబ్బంది కే. ఆర్ .ఎస్ .ఏ .రామారావు, ఎల్. సాంబశివరావు, కె .సురేష్ ,కోడూరు కనకరాజు, విద్యార్థులు పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను అభివృద్ధి పరచాలి

## - ఉద్యమకారుల పిలుపు



నరసరావుపేట మేజర్ న్యూస్:నరసరావుపేటలో గ్రంథాలయ ఉద్యమం, గ్రంథాలయాల సమస్యలు, పరిష్కారం, ప్రభుత్వానికి పలు సూచనలు చేసే ఉద్దేశంతో నరసరావుపేటలో శ్రీనాథ సాహితీ పరిషత్ మరియు ఆంధ్ర చైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో స్వర్ణ చిన రామిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగినది . ఈ సమావేశానికి గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలకు 8 శాతం గ్రంథాలయాల పన్ను లను ప్రజలు చెల్లిస్తున్నారని , దాని ఉద్దేశం ప్రభుత్వాలు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు విజ్ఞానాన్ని అందించే విధంగా తోడ్పడాలని ఎన్నో పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయాల్లో ఉంచాలని ఇంకా విద్యుత్ సౌకర్యము ,మరుగుదొడ్ల సౌకర్యము, డిజిటల్ లైబ్రరీల నిర్వహణ చేపట్టాలనేది ప్రధానమైన ఉద్దేశ్యం .అయితే ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 27వ తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయి సదస్సును ఏర్పాటు చేసినట్లు పల్నాడు జిల్లా నుంచి ఎక్కువ మంది హాజరయ్యి సదస్సును జయప్రదం చేయవలసిందిగా కోరుతూ పల్నాడు జిల్లాలో గ్రంథాలయాల అభ్యున్నతికి పాల్పడుతున్న రామిరెడ్డిని అభినందించారు. సమావేశ అధ్యక్షులు చినరామిరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నామని ,విద్యార్థులకు పుస్తకాల పట్ల మక్కువ పెంపొందించే విధంగా అనేక సమావేశాలను, సెమినార్లను నిర్వహిస్తున్నట్లు, లైబ్రరీ హాల్లో ఇప్పటికే ఎన్నో సమావేశాలను నిర్వహించమని దాత ల సహకారంతో పోటీ పరీక్షల పుస్తకాలను ,ప్రముఖమైన పుస్తకాలను, గ్రంథాలయాల్లో ఏర్పాటు చేశామని, గ్రంథాలయాల అభివృద్ధి కోసం చేసే ఏ వేదికల తో నైనా సరే కలిసి తప్పనిసరిగా కలసి పని చేస్తామని , విజయవాడలో జరిగే సమావేశానికి హాజరు అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పునర్వికాస వేదికకు పల్నాడు జిల్లాస్థాయి అడహాక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ కి జిల్లా కన్వీనర్ గా స్వర్ణ చినరామిరెడ్డి, కో.కన్వీనర్ గా షేక్. బాజీ, సభ్యులు గా బత్తుల మురళి, ఈవూరి వెంకటరెడ్డి, డి.వెంకటేష్, ఎస్.వి.చలమారెడ్డి, మామిళ్ల. కృష్ణయ్య, కె.వీరబ్రహ్మాచారి, కె. యం.ఎల్.ప్రసాద్ , వి.వి.ఎల్.రవికిరణ్, పి.వీరబ్రహ్మం లను సభ్యులుగా ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అరసం రాష్ట్ర కార్యదర్శి శరత్ చంద్ర జ్యోతిశ్రీ రాష్ట్ర ఉద్యమాల చరిత్ర లో పల్నాడు జిల్లా కు ప్రత్యేక స్థానం ఉందని, నయాగరా కవులు, అనిశెట్టి సుబ్బారావు లాంటి గొప్ప సాహిత్య రచయితలు ఉన్న ప్రాంతమని కొనియాడారు. ఈ సమావేశం లో అరసం జిల్లా కార్యదర్శి కోసూరి రవికుమార్ అందరూ పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం కావాలని అన్నారు.

# మార్క్సిజాన్ని - లెనినిజాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

## - సిపియం సీనియర్ నాయకులు పాశం రామారావు



**గుంటూరు మేజర్ న్యూస్ :**

మార్క్సిజాన్ని, లెనినిజాన్ని నేటి రాజకీయ పరిణామాల నేపథ్యంలో మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని సిపియం సీనియర్ నాయకులు పాశం రామారావు అన్నారు. మంగళవారం లెనిన్ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పాశం రామారావు మాట్లాడుతూ కారల్ మార్క్స్ కార్మిక వర్గ సిద్ధాంతాన్ని రూపొందించినప్పుడు అది ఈ సమాజానికి పనికి రాదని చెప్పారన్నారు. కాని లెనిన్ రష్యాలో నాటి పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయించి నాటి జార్ చక్రవర్తిపై విజయం సాధించి మార్క్సిజం ఒక శాస్త్రీయ సిద్ధాంతం అని నిరూపించాడు. అంతేకాకుండా పెట్టుబడిదారి విధానం సామ్రాజ్యవాద విధానంగా ఎలా రూపొంది అనే అంశాన్ని రచించాడు. నాడు ఉన్న అతి, మిత వాద పోకడలకు వ్యతిరేకంగా " ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కి" అని, కమ్యూనిస్టు నేటి పరిస్థితుల్లో " ఏమి చేయాలి" అనే గ్రంథాలను రచించాడు. మార్క్స్ చెప్పిన కార్మిక వర్గ సిద్ధాంతాన్ని రష్యా సమాజానికి అన్వయించి ప్రంపచం మొత్తం రష్యా వైపు చూసే విధంగా పరిపాలను అందించాడు. అదే విధంగా భారత దేశ కాల పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన అవసరం ఏర్పడిరదన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ చరిత్రలో అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేసిన ధీశాలి కా?లెనిన్ అన్నారు. మార్క్స్ ప్రతిపాదించిన మార్క్సిజాన్ని రష్యా పరిస్థితులకు అన్వయించి విప్లవాన్ని విజయవంతం చేశారన్నారు. నేటి భారత రాజకీయ పరిస్థితుల్లో మార్క్సిజాన్ని- లెనినిజాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. దేశంలో కార్మిక చట్టాలను రద్దు చేస్తూ పెట్టుబడి దారులకు, పారిశ్రామికాధిపతులకు ప్రజల సోమ్మును కారు చౌకగా కట్టబెడుతున్నారు. రాష్ట్రంలో పి-4 పేరుతో వేల ఎకరాల భూములను 99పైసలకే లీజుకు ఇవ్వడం చూస్తే మార్క్సిజం ప్రధాన్యత పెరిగిందన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, పారిశ్రామికులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, జిల్లా నాయకులు బి.లక్ష్మణరావు, వై.కృష్ణకాంత్, కాకుమాను నాగేశ్వరరావు, ఎమ్. సాంబశివ రావు, నికల్సన్, ఖాశింషహీద్, ఎస్.పద్మ, ఎ. కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**మేడికొండూరు, మేజర్ న్యూస్:**

మేడికొండూరు సమీపంలోని ఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కియా మోటార్స్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ కి 51 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ కోటా శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కోట శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రముఖ కార్ల తయారీ కంపెనీ అయినా కియా మనదేశంలో ఎంతో ప్రాచుర్యం సంపాదించిందని మంచి మోడల్స్ తో ప్రజలకు ఆకర్షణీయంగా మిడిల్ క్లాస్ ఫ్యామిలీకి అనుకూలమైన ధరలతో అందుబాటులో ఉన్న కియా కార్లు ఎంతో ప్రజాధరణ పొందినవని తెలియజేస్తూ అటువంటి మల్టీ నేషనల్ కంపెనీలో తమ విద్యార్థులు క్యాంపస్ ప్లేస్మెంట్ ద్వారా సత్తా చాటడం ఎంతో హర్షనీయమని తెలియజేశారు. అలాగే కళాశాల డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు కియా కంపెనీకి సెలెక్ట్ అయిన పాలిటెక్నిక్ మరియు ఇంజనీరింగ్ విద్యార్థులను అభినందించారు. అలాగే కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ తమ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కళాశాల మేనేజ్మెంట్ ఎంతగానో సహకరిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ఆధిపతులు శ్రావణి, వాసు అలాగే పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ పి.మనోహర్ కళాశాల ఏవో సీతారామయ్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీహర్ రావు పాల్గొని ఎంపికైన అభ్యర్థులను అభినందించారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో సత్యరత్నం, ఏపీ ఐ టి ఏ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి అదేవిధంగా ఉమాశంకర్ ఆదిబట్ల కియా మోటార్స్, మానవ వనరుల సీనియర్ ఎగ్జిక్యూటివ్ మనీష్ ఓజార్కర్, కియా మోటార్స్ హెచ్ ఆర్ మేనేజర్స్ లు పాల్గొన్నారు.

# సెంట్రల్ జీఎస్టీ నూతన కమిషనర్‌గా సుజిత్ మల్లిక్



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

ఐదు జిల్లాల పరిధి మేరకు (పశ్చిమ గోదావరి నుండి నెల్లూరు వరకు )విస్తరించి వున్న సెంట్రల్ జీఎస్టీ గుంటూరు కమిషనరేట్‌కు నూతన కమిషనర్‌గా సుజిత్ మల్లిక్ మంగళవారం గుంటూరు కన్నా వారితోట లోని జీఎస్టీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన భువనేశ్వర్ నుండి గుంటూరుకు ప్రమోషన్ పై వచ్చారు. సుజిత్ మల్లిక్ రూర్కెలాలోని ఆర్.ఈ.సి (ప్రస్తుతం ఎన్ఐటీ) నుండి బీఈ (మెకానికల్ ఇంజినీరింగ్) ను 1997-2001 సంవత్సరాల్లో పూర్తి చేశారు. ఒడిశాలోని ఆంగుల్‌లో నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్‌లో పనిచేశారు. ఆయన 2007లో ఇండియన్ రెవిన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్)లో చేరారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్ అండ్ నార్కొటిక్స్ (నాసెన్), ఫరీదాబాద్‌లో ప్రొబేషన్ ట్రైనింగ్ పూర్తి చేసిన అనంతరం, ఆయన మొదటి పోస్టింగ్ కోల్‌కతాలోని ఎయిర్ కార్గో కాంప్లెక్స్, ఎన్ఎస్సీబీఐ ఎయిర్‌పోర్ట్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా చేరారు. అక్కడ ఆయన ఇంపోర్ట్, ఎక్స్‌పోర్ట్, ఎస్ఐఐబీ, డ్రాబ్యాక్ వంటి విభాగాలను చూసారు తరువాత కోల్‌కతాలోని కస్టమ్స్ హౌస్‌లో అసిస్టెంట్ కమిషనర్ (పర్సనల్ , విజిలెన్స్)గా పని చేశారు. ఆ తర్వాత కోల్‌కతా సర్వీస్ టాక్స్ విభాగంలో డెప్యూటీ కమిషనర్‌గా పనిచేశారు. అనంతరం కోల్‌కతా- సెంట్రల్ ఎక్సైజ్ కమిషనరేట్‌లో పనిచేశారు. డిజిసీఈఐ, కోల్‌కతాలో డెప్యూటీ డైరెక్టర్‌గా వ్యవహరించారు. 2017లో జాయింట్ కమిషనర్‌గా పదోన్నతి పొంది పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి కస్టమ్స్ లో పనిచేసారు. జీఎస్టీ అమలుకు ముందు, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లతో ఉన్న అంతర్జాతీయ సరిహద్దులోని ల్యాండ్ కస్టమ్స్ స్టేషన్‌ల కంప్యూటరైజేషన్‌లో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు. 2019 నుండి 2022 వరకు, ఒడిశా ప్రభుత్వంలోని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో జాయింట్ సెక్రటరీగా డిప్యుటేషన్‌పై పనిచేశారు. ఒడిశా ఐటీ పాలసీ, ఎలక్ట్రానిక్స్ పాలసీ, బిపిఒ పాలసీ రూపకల్పనలో చురుకుగా పాల్గొన్నారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్, కస్టమ్స్ కు (సీబీఐసీ) తిరిగి వచ్చిన అనంతరం, ఆయన భువనేశ్వర్ జోన్‌లో జీఎస్టీ కస్టమ్స్ విభాగాల్లో పనిచేశారు. వివిధ విభాగాలలో సేవలందిస్తూనే, ఆయన సైబర్ లా, సైబర్ ఫోరెన్సిక్స్‌లో పీజీ డిప్లొమా పొందారు. అంతేకాక, వరల్డ్ కస్టమ్స్ ఆర్గనైజేషన్ ద్వారా అక్రమ వన్యప్రాణుల వాణిజ్యంలో నిపుణునిగా గుర్తింపు పొందారు.

# తల్లి పాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



ఈపూరు మేజర్ న్యూస్

తల్లి పాలు బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్యంతో పాటు అమృతంలా పని చేస్తాయని సిడిపిఓ బి అరుణ అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో 7వ పోషణ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడిపిఓ బి అరుణ మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం మూలంగా వివిధ వ్యాధులనుదూరం చేయవచ్చునని, గర్భిణులు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాలని అలాగే ఆకుకూరలు, కాయకూరలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచనలిచ్చారు. ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రుపాలు గురించి, 6 నెలలు పాటు తప్పకుండా తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం సూపర్వైజర్ చిన్నమ్మాయి మాట్లాడుతూ ప్రతిరోజు బలవర్ధకమైన ఆహారాన్ని కూడాతీసుకోవాలన్నారు. పిల్లల తల్లులకు ఇచ్చిన గ్రోత్ కార్డులలో బరువుసూచించిన విధంగా ఉండాలని ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి పిల్లల బరువులు ఎత్తు లు తనిఖీ చేయించి వారి ఎత్తు బరువు, పెరిగేలా చూడాలని చెప్పారు అలాగే ప్రీ స్కూల్ కు వచ్చే పిల్లలను ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రాలకు పంపిస్తే ఆటపాటల విద్యతో పాటు అంగన్వాడి టీచర్లు పిల్లలను తల్లులుగా చూసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సీతాకుమారి మహబూబ్ చౌడేశ్వరి వెంకటమ్మ బెంజమ్మ, అంగన్వాడీ ఆయాలు గర్భిణీలు బాలింతలు తల్లులు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 30న అనుగురాజు విగ్రహ భూమి పూజ

పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్టణంలో శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం ముందు 11 వ శతాబ్దంలో అఖండ పల్నాడుని పరిపాలించిన అనుగురాజు యాదవ్ విగ్రహాన్ని ది.30-04-2025 తేదీ అనగా బుధవారం ఉదయం 10:00 గంటలకు భూమి పూజ చేయడానికి అనుగురాజు యాదవ్ విగ్రహ కమిటీ సభ్యులు నిర్ణయించినారు. కావున మన పల్నాడు జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క యాదవ కుటుంబ సభ్యులు ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఇంట్లో పండుగ లాగా జరుపుకొనుటకు వచ్చి ప్రతి ఒక్క యాదవ కుటుంబ సభ్యులకి సమాచారం ఇచ్చి అందరూ రావలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటూనాము

## నేడు రుద్రవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** ముప్పాళ్ళ మండలం రుద్రవరం గ్రామ సచివాలయం వద్ద గజ్జల నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్,జిబిఆర్ హాస్పిటల్ నరసరావుపేట వైద్య బృందంచే ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుందని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత వైద్య శిబిరంలో ఎముకలు, కీళ్లు, గుండె, థైరాయిడ్,నెమ్ము, బిపి, షుగరు, ఆయాసం, కళ్ళు తిరుగుట, వాంతులు, వ్యాధులకు తగిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తామన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్



**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17 వ తారీఖున ఎస్సీ వర్గీకరణకు ఆర్డినెన్స్ వచ్చిన సందర్భంగా వినుకొండ టౌన్ కేంద్రంగా బస్టాండ్ దగ్గర ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేసి ర్యాలీగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఏబీఎన్ కాంపౌండ్స్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మందకృష్ణ మాది చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా 30 సంవత్సరాల నుండి మాదిగ జాతి కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసి విజయభేరి మోగించిన మందకృష్ణ మాది కి మాదిగ జాతి కృతజ్ఞతలు తెలియజేసుకుంటుందని అదేవిధంగా 30 సంవత్సరాల మా బాధను ఆవేదనను మా పోరాటాన్ని అర్థం చేసుకొని మాకు రావలసిన వాటాను మాకు ఇచ్చిన గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు కి అదేవిధంగా కూటమి ప్రభుత్వానికి మాణి మందకృష్ణ మాదిగరి తరపున పలనాడు జిల్లా ఎమ్మార్పీఎస్ తరఫున అదే విధంగా వినుకొండ నియోజకవర్గం మాదిగల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో అద్దంకి బాబు మాదిగ పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, కొడవటి అశోక్ మాదిగ పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కందుకూరి శ్యామ్ మాదిగ పల్నాడు జిల్లా ఎంఎస్పి నాయకులు, ఠాగూర్ మాదిగ ముసలయ్య మాదిగ నాగేశ్వరావు మాదిగ ఏడుకొండల మాదిగ మాదిగ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## దళిత గిరిజన రైతుల కోసం ప్రభుత్వం సబ్సిడీ

## ఏపీఓ మేరీ గ్రేస్

పిడుగురాళ్ల మేజర్ న్యూస్: జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోటలు వేసేందుకు రైతులు ముందుకు రావాలని ఉపాధి హామీ పథకం ఏ.పీ.వో. మేరీ గ్రేస్ మంగళవారం తెలిపారు.పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని జాతీయ ఉపాధి హామీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఎస్సీ. ఎస్టీ. చిన్న ,సన్నకారు రైతులు ఆదాయ మార్గాలను సమకూర్చడం ప్రభుత్వం సబ్సిడీతో కూడిన ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం కేవలం దళిత, గిరిజన, సన్న కారు రైతులకు మాత్రమే ఉద్దేశించినదని తెలిపారు.

# నాడు డాక్టర్, నేడు ఐపీఎస్.



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మొన్నటి వరకు ఆయన డాక్టర్... వంటిపైన తెల్లకోటు... మెడలో స్టెతస్కోప్ రోగుల నాడి,గుండె లోతులు పరీక్షించి రోగాలు తగ్గిస్తూ వారి ప్రాణాలు కాపాడుతుండేవాడు . అయితే ఇప్పుడు ఐపీఎస్ డ్రస్సు మారింది.ఒంటిపైన తెల్లకోటు బదులు ఖాకి డ్రస్.చేతిలో లాఠీ వచ్చింది. సమాజంలో ఎవరినైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తన లాఠీ తో శస్త్ర చికిత్సలు చేసి సత్ప్రవర్తన కలిగిన పౌరుడుగా మార్చేందుకు సిద్ధమవుతున్నాడు. అతను మరెవరో కాదు పల్నాడు జిల్లా, సత్తెనపల్లికి చెందిన పెండెం ప్రత్యూష్. సత్తెనపల్లి పట్టణంలోని రైల్వే గేట్ వద్ద అంబేడ్కర్ నగర్ లో నివసిస్తున్న పెండెం బాబురావు, పద్మ ల రెండో కుమారుడు ప్రత్యూష్. తండ్రి వృత్తి రీత్య న్యాయవాది, రాజకీయ నాయకుడు.మాతృమూర్తి పద్మా గృహిణి. తొలుత 2021-22 లో మెడికల్ సైన్స్ ఆప్షన్ గా తీసుకొని సివిల్స్ రాశాడు. ప్రిలిమినరీ పాస్ అయినప్పటికీ మెయిన్స్ ఆగింది. అయితే అప్పటికే గుంటూరు మెడికల్ కళాశాల్లో ఎంబిబిఎస్ పూర్తి చేయడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాల్లో వైద్య సేవలు అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలో 2023-24 ఆంత్రోపాలజీ ఆప్షన్ గా తీసుకొని ఓ పక్క వైద్య సేవలు అందిస్తూనే మరోక పక్క సివిల్స్ ప్రిపేర్ అవుతూ ఈసారి 797 ర్యాంక్ తో ఐపీఎస్ సాధించాడు.

**నేటి యువతకు ఆదర్శ%శీ% ప్రత్యూష్.**

కృషి, పట్టుదల, సాధించాలని తపన ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చునని మరో మారు నిరూపించాడు పెండెం ప్రత్యూష్. తొలి ప్రయత్నంలో సివిల్స్ రానప్పటికీ... ఎంబీబీసీ సీటు సాధించి వైద్య సేవలు అందిస్తూనే మరొక పక్కా సివిల్స్ సాధించాలని పట్టుదలతో చదివి రెండో ప్రయత్నంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. పది, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర చదువులలో ఫెయిల్ అయితే వైరాగ్యంలోకి వెళ్లటం, ఆత్మహత్యలు చేసుకుంటున్న యువతకు ఈ యువకుడు ఎంతో ఆదర్శం.రోగులకు వైద్యం చేస్తూనే మరొక పక్క ఖాళీ సమయంలో అనుకున్న లక్ష్యం కోసం పుస్తకాలతో కుస్తీ పడుతుండేవాడు. ఇందుకు వారి తల్లిదండ్రులు సహకారంతో ముందుకెళ్తూ అనుకున్న లక్ష్యం సాధించారు.

**అభినందించిన పలువురు న్యాయవాదులు...**

తోటి న్యాయవాది పెండెం బాబురావు కుమారుడు ప్రత్యూష్ 797 ర్యాంకుతో ఐపీఎస్ సాధించడంతో మంగళవారం పలువురు న్యాయవాదులు అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు చిన్నం మణిబాబు, ఏపీపీ బగ్గి నరసింహారావు, న్యాయవాదులు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ విజయ్ కుమార్, షేక్, జానీ ఖాజావలి, సూరె వీరయ్య, రాజవరపు శివ నాగేశ్వరరావు, లక్ష్మణ్, బగ్గి పవన్ కుమార్, శెట్టి ఆనంద్ అభినందించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా పోలేరమ్మ వార్షికోత్సవం



**తెనాలి, మేజర్ న్యూస్**

శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవాలయము 27వ వార్షికోత్సవ సందర్భముగా వైకుంఠపురం సమీపములోని అమ్మవారి దేవస్థాన ములో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. పోలేరమ్మ అమ్మవారికి పసుపు, కుంకుమ మేళతాళములతో, విశేష అలంకరణతో, కాళికా వేషముతో, బాజా భజంత్రిలతో వైభవముగా అమ్మవారి ఊరేగింపు పట్టణ పురవీధుల్లో వైభవంగా నిర్వహించారు. బుధవారం అమ్మవారి దేవస్థానములో అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆలయ ధర్మకర్త వీరయ్య, గుంటి వెంకట్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## సాంఘిక బహిష్కరణపై చర్యలు తీసుకోవాలి

**ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి స్పందించాలి**

**బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో దళితులను సాంఘిక బహిష్కరణకు గురి చేసిన కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం వివిధ ప్రజా సంఘాల నాయకులతో జరిగిన పాత్రికేయుల సమావేశంలో పలువురు మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు జరుగుతున్నా నేటికీ ఇటువంటి దుచ్చెర్ల జరగటం సిగ్గుచేటు అన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోనే ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈనెల 16న మల్లాం గ్రామానికి చెందిన దళిత యువకుడు పల్లపు సురేష్ అదే గ్రామానికి చెందిన వలి శెట్టి జల్లి బాబు గృహంలో విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాస్తూ పల్లపు సురేష్ మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం, అండదండలు ఉండాల్సింది పోయి దళిత సామాజిక వర్గం మొత్తాన్ని సాంఘిక బహిష్కరణ గురి చేయటం ఏంటని వారు ప్రశ్నించారు. ఇంత జరిగినా నియోజవర్గ ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలాంజనేయ స్వామి, అదేవిధంగా హెూం మంత్రి అనితలి కనీసం ఖండించటం, నియోజవర్గంలో పర్యటించలేదని వాపోయారు. మాకు కావాల్సింది శాంతి కమిటీ కాదని బాధ్యులపై కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయడంతో పాటు ఇటువంటి సంఘటన పునరావతం కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజు పాల్, దళిత మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరబండి ఆందోని, న్యాయవాది 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జొన్నలగడ్డ విజయ్ కుమార్, వైకాపా నాయకులు కోడి రెక్క దేవదాస్, పెద్దింటి నాగేశ్వరరావు, పోతల సంగీతరరావు, గుంటూరు మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతెండుతుంటే కనిపించడం లేదా?

- వారం రోజులుగా నీటి సరఫరా లేకుంటే ఏం చేస్తున్నారు ?
- బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోండి
- మున్సిపల్ సిబ్బందిపై ఎమ్మెల్యే నసీర్ ఫైర్
- వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వారం రోజులుగా నీళ్లు లేక కాలనీలవాసులు గొంతెండుతుంటే కనీసం మానవత్వం చూపించలేకపోయారా? మాకు ఒక్క ఫోన్ వస్తే పరుగులు పెడుతూ వచ్చాం. ఇక్కడ 50 మంది వరకు మా వద్దకు వచ్చి నీళ్లు లేవయ్యా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చూస్తే నాకే గుండె తరుక్కుపోతోంది. మీకు చలనం కలగడం లేదా ? అంటూ మునిసిపల్ అధికారులపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఫైర్ అయ్యారు. దీనికి కారకులపై వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం రాత్రి మద్దిరాల కాలనీవాసులు తమకు మంచినీరు సరిగా అందడం లేదని ఎమ్మెల్యే నసీర్ కు ఫోన్ కాల్ ద్వారా సమాచారమిచ్చారు. దీంతో మంగళవారం ఉదయాన్నే ఎమ్మెల్యే నసీర్ కాలనీకి చేరుకుని స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. అయ్యా.. మాకు వారం రోజులుగా నీళ్లు రావడం లేదని చెప్పడంతో వెంటనే దీనిపై విచారణ చేశారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే మంచినీటి సరఫరాలో అంతరాయానికి కారణమని గుర్తించి సంబంధిత వాల్ ఆపరేటర్లు విశాలాక్షి, ఫైన్ వేల్ లపై వెంటనే సస్పెండ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**వార్డుల్లో బైక్‌పై పర్యటన**

ఉదయాన్నే టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నసీర్ గడ్డిపాడు, మంగళ దాస్ నగర్, గణేష్ నగర్, రాజగోపాల్ నగర్ ప్రాంతాల్లో బైక్ పై పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మంచినీటి సరఫరా, పారిశుధ్యం వంటి సేవలపై ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సత్వరమే పరిష్కరించదగిన సమస్యలను గుర్తించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రిహానా , క్లస్టర్ వేల్చూరి కిరణ్ , చట్టు కనకారావు, పల్లె పోగు రమేష్, ఖాసీం బాబు, చాట్ల విజయబాబు, ఖాసీం వలి, సాంబశివరావు, ఇమ్రాన్, నూర్, సాయి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి తుళ్లూరు మండలం వెలగపూడి సచివాలయం సమీపం అమరావతి పరిధిలో వివిధ శంఖుస్థాపన కార్యక్రమాల్లో మే 2 వ తేదిన పాల్గొంటున్న నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ , సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఎం నవీన్ కుమార్ తో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణం, ప్రధాని రోడ్డు షో చేసే మార్గాలు , ప్రధాన వేదిక , పబ్లిక్ , వివిఐపి , వీఐపీ గ్యాలరీలు వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి పరిశీలించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సుప్రజా, ఆర్‌డిఓ కె.శ్రీనివాస రావు , ఆర్ అండ్ బి ఎస్.ఈ శ్రీనివాస మూర్తి, సీఆర్డీఏ, రెవెన్యూ , మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
www.suryaa.com
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.
పి. బాలు (చిన కొండయ్య) - బ్యూరో ఇన్‌చార్జి. ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు - గుంటూరు జిల్లా ఇన్‌చార్జి - సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) - స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు - సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి - సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) - నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి - జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి - దాచేపల్లి రిపోర్టర్ - సెల్ : 9963343327
శేషగిరి రాజు - మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 8341408201
వై.ఏసుబాబు - గురజాల ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు - సత్తెనపల్లి రిపోర్టర్ - సెల్ : 9866246951
చెవుల రంగారావు - మెడికల్ రిపోర్టర్, గుంటూరు - సెల్ : 9490544635
యం.కృష్ణ - మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 9393309149
వి.రవికుమార్ - తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 99083 38200
డి. చైతన్య - వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ - చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 9949335 2147
జి.ఏలియా - ముప్పాళ్ళ రిపోర్టర్ - సెల్ : 9392231959
బి.సాంబశివరావు - రాజుపాలెం రిపోర్టర్ - సెల్ : 9949382676
రమేష్ - దుగ్గిరాల రిపోర్టర్ - సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు - పెదకాకాని రిపోర్టర్ - సెల్ : 9948175840
కె.నాగరాజు - రిపోర్టర్, గుంటూరు - సెల్ : 7799881000
డి.రమేష్ - ఈపూరు రిపోర్టర్ - సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ - నూజెండ్ల రిపోర్టర్ - సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ - శావల్యాపురం రిపోర్టర్ - సెల్ : 7989434737
అక్కిరెడ్డి - నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ - సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ - రెంటచింతల రిపోర్టర్ - సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి - బొల్లాపల్లి రిపోర్టర్ - సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు - దుర్గి రిపోర్టర్ - సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ - వెల్దుర్తి రిపోర్టర్ - సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ - గుంటూరు రిపోర్టర్ - సెల్ : 9440822538
షేక్ నాగూర్ - నకరికల్లు రిపోర్టర్ - సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు - మాచవరం రిపోర్టర్ - సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ - గుంటూరు సిటీ రిపోర్టర్ - సెల్ : 8125309319
పి.ఆనంద్ - వినుకొండ రూరల్ రిపోర్టర్ - సెల్ : 8125125239
జి.బాలాజీ - తాడికొండ రిపోర్టర్ - సెల్ : 9603424824
రమేష్ - నరసరావుపేట రూరల్ రిపోర్టర్ - సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు - గుంటూరు రిపోర్టర్ - సెల్ : 7396234032
"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.